# తెగింపు

కొడవంటి కాశీపతిరావు

రాజేశ్వరికి బాదగా వుంది ఇప్పుడు కాదు ఈ రోజు కాదు నిన్నా కాదు రేపూ కాదు పెళ్లయిం దగ్గర్నుండీను అంటే మూడేళ్లయి బాదపడని రోజు లేదు క్షణం లేదు

ఏ ముహూర్తాన అయ్యిందో పెళ్లి! ఆ ముహూర్తానే పేచీ మామూలే కట్నం పేచీ లాంచనాల పేచీ పీటల మీద కూర్చున్న ఆడకూతురి వూసే లేదు ధ్యాసే లేదు

పదివేలు కట్నానికొప్పుకున్నాం ఆడపడచు కట్నం వెయ్యి ఎల్లుడికి ఉంగరం వాచీ సరేసరి మరిప్పుడు అయిదు వేలు చేతిలో పెట్టి తర్వాతిస్తా నంటారేం ఎయ్యపురాలు నెగదీసింది ఇదిగో శ్రీవారు ప్రబాకరం గారున్నారా వారి తల్లి కమలమ్మ

పోనీ తండ్రి సబబుగా మాట్లాడేడా ఊహు

అవున్నిజవే మిగతాది ఎరుబాటు కాలేదు తర్వాతిస్తానని ఎతిమాలుకుంటున్నాగా అయినా ఎల్లుకి నాలుగు తులాల బంగారం పెడ్తానని చెప్పి మీరు రెండు తులాలే పెట్లేదూ మిలాగా నిగ్గదీసేనా

మాతో మీకు పోలికా

ఆడపిల్ల తండ్రివని కాబూ అలుసు

అవునని వేరే చెప్పాలా

మీకూ ఉన్నారు ఆడపిల్లలు

ఉంటే?

పెద్ద మనుష్యులు జోక్యం చేసుకున్నారు నిలా కాపరం సాగుతోంది గతుకుల రోడు మీద అతుకుల ఎండిలాగ మూడేళ్ళుగా సాగుతోంది ఏడాది ఎల్లుడు కూడాను అయినా నిత్యపూ పేచీలే

ఏ కూర వొండేవ్ అనడిగితే తప్పు ఎవున్నాయ్ మీ నాన్న తెచ్చి పడేసినవి ఉన్నవా పుచ్చొంకాయ లొక్క టిగా అవే తగలెయి

పోనీ అడక్కుండా చేసినో అదంతకన్నా రాద్ధాంతం మా యిష్టాయిష్టాలక్కర్లేదా ఏం పెడితే అదే తినాలనా నీ ఉద్దేశ్యం' అంటారు

ఇక పండక్కీ పబ్బానికీ ఉండనే వుంది రగడ

ఈ పండక్కయినా బాకీ చెల్లేస్తాడా మీ నాన్న'

వడ్డీ సంగతి దేవుడెరుగు అసలైనా ఇస్తే చాలు

మిగిలిన అయిదు వేలూ ఏడేయమను పండగ కట్నానికో నమస్కారం

ఇలా రయ్ రయ్‌మని పోతోంటే తనేం చేసుంది'

ఏం చెప్తుంది? అటు చూస్తే

ఏం పారిపోతానా ఎంతసేపూ డబ్బు డబ్బంటాడు మీ ఆయన

సమయం సందర్భం లేదూ పండక్కొచ్చి సరదాగా గడపకుండా

అయినా నన్నడగొచ్చు కదా

ఇదీ నాన్న వరస

అటో కుక్క ఇటో కుక్క తనని పీకి ముక్కలు చేస్తున్నాయ్ తను నోరు విప్పితే పది తప్పులు ఎత్తి చూపిస్తారు నోరు విప్పకపోతే ఒక్కటే తప్పు

బెల్లం కొట్టిన రాయిలా మాట్లాడదని

అదే ఉత్తమం

ఇప్పుడిదిగో ఇన్‌లాండు కవరు అడ్రసు కూడా రాసేసి ముఖం మీద విసిరేసేరు అయ్యగారాపీసుకు వెంచేసేరు వచ్చేలోగా రాసేయాలట నాన్నకి కట్నం డబ్బు పంపించు అని అదీ శాసనం రాస్తున్నదీ లేనిదీ కమలమ్మగారి అజమాయిషీ

నాన్న ఇబ్బందులు తనకి తెలుసు అలా అన్నెప్పు మూడేళ్ళుగా ఒప్పుకున్న డబ్బు ముట్ట చెప్పక పోవడం అదీ సమర్థించలేదు పోనీ పలాని అప్పుడిచ్చేస్తానని చెప్పి ఖచ్చితంగా చెప్పాలి ఇవ్వాలి అదీ లేదు ముంచడూ తేల్చడు


పోనీ ప్రబాకరం ఓ రోజు సెలవు పెట్టి వెళ్లి నాన్నతో అమీ తుమీ తేల్చుకోకూడదూ? ఊహు నామోషీ తనని సాదిస్తారు పండక్కి వెళ్లినప్పుడైనా తేల్చుకోవాలా? అబ్బే సుబ్బరంగా మెక్కడం ఒకవేళ సందర్భం వచ్చినా కుక్కల్లా కాట్లాడుకోవడం

ఎలా చచ్చేది?

అవును చావాలి అప్పుడే తనకి విముక్తి

కిరసనాయిలు పోసుకుని కాల్చేసుకుంటే తనని తగలెట్టే ఖర్చయినా జమ అవుతుంది లాభం గూఎల్లోకి రావాలి తన చావుకి కారణం ప్రబాకరం కమలమ్మా అని చీటీ రాసి పెట్టేస్తే అంతే కావాలి చచ్చి సాదించొచ్చు కాని మంటలు అమ్మో బాద కనీసం అరగంటైనా మంటల్లో మాడితేనేగాని చావు రాదేమో అన్నంగిన్నె ముట్టుకుని కాలితేనే బొబ్బలెక్కి పోతుంది అరగంట మంటలు అబ్బ తల్చుకుంటేనే ఒళ్ళు గగుర్పాటు వద్దు బాబూ

నూతిలో దూకేస్తేనో అవును ఆ నూతి నీళ్ళు





వాడిక్కి పూజకి పనికి రాకుండా పోతే కమలమ్మ గారి ముఖం చూడాలి ఆ ముఖం మాటకేం తనెలా వుంటుంది? శవం ఉబ్బిపోయి వికారంగా గబ్బు కంపు నీళ్లలో పడగానే చావొస్తుందా? పావు గంటైనా పాటుపడాలేమో? ముక్కులోకీ నోట్లోకీ నీళ్లు పోతూ కాళ్లకి నేల దొరక్కుండా కళ్లకేం కనిపించకుండా గాబరాగా ఉక్కిరిబిక్కిరిగా అబ్బ ఇప్పుడే ఊపిరి సలపడంలేదు

బలవంతపు చావు చావడం చచ్చే చావు బాబూ అర క్షణంలో చచ్చే మార్గం వుంటే తప్ప చావలేదు తను లేదూ వీళ్లు పెట్టే హింసలు అనుభవించాలి

కేకలు

పక్క వాటాలోంచి ఎవరూ వనజా వాళ్లాయనా వనజకు కేకలేయడం కూడా వచ్చునే! మాట్లాడ్డమే అపురూపం

తను వారపత్రికిస్తుంది వనజ పేపరిస్తుంది విశేషాలు మాట్లాడుకోవచ్చుగా సీరియలు కథ ఎలా వుందీ చెపొచ్చుగా ఊహు తను చెప్తే వినడమే ఏమైనా అడిగితే చిన్న నవ్వు లేకపోతే ఔను కాదు అంతే

అవును వనజ గొంతే!

ఇంకెక్కడి బాకీ ఎప్పుడో చెల్లయింది

ఇంతకు మునుపు తను విన్నదే ఎదురింటావిడ కమలమ్మతో చెప్పులేదూ ఎంత మోరవమ్మా అని ఈ కమలమ్మే నోరు నొక్కుకుంది కూడాను

నన్ననుభవిస్తున్నందుకు రోజుకు పది రూపాయల చొప్పున లెక్క కడితే మీ బాకీ ఎప్పుడో జమయిపోయింది నా తిండి ఖర్చుకీ మీ ఇంటి చాకిరీకి చెల్లు

అబ్బ ఎలా మాట్లాడుతోంది?

ఇలాంటి డైలాగులు నాకు చెప్పకు వద్దీ ఎవడిస్తాడే

ఓహో మీకంతా కోష బేరాలే కావాలి కదూ నా ఒళ్లు రోజువారీ ఎవడికైనా తాకట్టు పెట్టుకుని మరో పది ఎక్కువ జమచేసుకోండి

ఛీ సిగ్గులేని

ఆపండి ఆడాళ్లకార్థిక స్వాతంత్ర్యం లేకపోబట్టి ఆ మాట అనవలసి వచ్చింది మీ డబ్బు కాపీనం చూస్తుండబట్టి అలా అన్నాను

ఎంత తెగేసి చెప్పింది వనజ? ఇప్పుడు వాళ్లాయన వనజని తన్ని తగలేస్తే ఏం చేస్తుంది? రోజూ వాతలు పెట్టి హింసలపాలు చేస్తే కూడా ఇలాగే మాట్లాడగలదా? బయటపడి బతకగలదా?

రాజేశ్వరి మనసులో ప్రశ్నలు ప్రశ్నలు

అనుమానాలు అనవసరం ప్రశ్నలు దండగ భవిష్యత్తు అప్రస్తుతం ఫలితం ఏమైతేనేం? వనజ ఎదిరించిన తీరుకు అభినందించాలి ఆ ఎదురీతకి ప్రవాహమే రుద్దీసపోవాలి మనిషి అనగా ఎంత? తనకీ ఏదో మార్గం కనిపిస్తోంది

వనజని మనసులో మెచ్చుకుంది రాజేశ్వరి □